ప్రజాశక్తి

శుక్రవారం 23 మే 2025   8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అప్పుల బాధతో అల్లాడుతున్నాం..

- బంగారం రుణం మొత్తం కట్టాలని బ్యాంకులు ఒత్తిడి చేస్తున్నాయి..
- నల్లబర్లీ పొగాకు రైతుల ఆవేదన
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు వలేటి కృష్ణయ్య, మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు డిమాండ్

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-పర్చూరు

‘అప్పుల బాధతో పాటు కూలీలకు కూలి డబ్బులు కూడా ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నాం.. బ్యాంకులు బంగారం రుణం మొత్తం కట్టాలని.. తర్వాతే మరలా రుణం ఇస్తామని ఒత్తిడి చేస్తున్నాయి.. ఇలా అన్ని వైపులా ఒత్తిడి పెరుగుతోంది..’ అని నల్లబర్లీ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాదీశ్వరరావు పొగాకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి పర్చూరు మండలంలోని ఉప్పుటూరులో గురువారం పర్యటించారు. పొగాకు మండేలను పరిశీలించి.. 2లో

విద్యుత్ షాక్‌తో 19 గేదెలు మృతి

3లో

నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో చీరాల వాసి ‘సజ్జా’ మృతి

8లో

మాట్లాడుతున్న కారుమూరి వెంకట నాగేశ్వరరావు, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

28న పొదిలిలో జగన్ పర్యటన

8లో

సత్తా చాటిన బేతంచెర్ల ఎడ్లు

ప్రజాశక్తి-పీసీపల్లి

మూడు రోజులపాటు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగిన పందాలు గురువారం సాయంత్రంతో ముగిసాయి. మండలంలోని పాలేటి గంగమ్మ గుడి ఆవరణలో 36 అడుగుల అభయాంజనేయ స్వామి దేవస్థానం వారు నిర్వహించిన ఎడ్ల పోటీలు గురువారం ముగిసాయి. సీనియర్ విభాగం ఎడ్ల పోటీలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మదులు గురువారం ప్రారంభించారు. సీనియర్స్ విభాగంలో నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం హుస్సేన్ పురం సుబ్బారెడ్డికి చెందిన ఎడ్లు మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. ఇవి 3102.2 అడుగులు లాగి ప్రథమ స్థానంలో సాధించాయి. గుటికే దినేష్ రెడ్డి, హేత్విక రెడ్డికి చెందిన ఎడ్లు 3017అడుగులు లాగి ద్వితీయ బహుమతి సాధించాయి. అత్తోటి శిరీష చౌదరి, శివరాం కృష్ణకు చెందిన ఎద్దులు మూడో స్థానంలో నిలిచాయి. 3 వేల అడుగులు లాగాయి. తిండి నక్షత్రారెడ్డికి చెందిన ఎడ్లకు నాలుగో బహుమతి వచ్చింది. వీరిది బోడిచర్ల గ్రామం మార్కాపురం మండలం. లాగిన దూరం 29 27.1 అడుగులు. పావులూరి వీరయ్య చౌదరికి చెందిన ఎడ్లకు ఐదో బహుమతి వచ్చింది. ఇవి 2833 అడుగులు దూరం లాగాయి. జిపి చౌదరి లక్ష్మి సౌదరికి చెందిన ఎడ్లకు ఆరో బహుమతి వచ్చింది. 2766 అడుగులు లాగాయి. 7, 8, 9 బహుమతులు కూడా అందజేశారు. ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య ఆధ్వర్యంలో వేల సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మల్లికార్జున, కొంపల్లి మధు, గుదె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న సతీష్ కుమార్, మధు

ఎమ్మెల్యేలకు సన్మానం

పాలేటి గంగమ్మ గుడి ఆవరణలో ఉన్న 36 అడుగుల అభయాంజనేయ స్వామి జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయస్థాయి సీనియర్ ఎడ్ల పందాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు నజీర్ అహ్మద్, ఎస్ఏపి చైర్మన్ రవి నాయుడులను గురువారం మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ రావి రాజా, పెదఅలవలపాడు మాజీ సర్పంచ్ వడ్డెంపూడి శ్రీను, శ్రీ అభయాంజనేయ దేవాలయ చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య, కొంపల్లి అర్జున్, కొంపల్లి మధు, కాటన్ మిల్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వెలిది మాలకొండయ్య, ఏనుగంటి సోమయ్య, గుదె నాగేశ్వరరావు, వేమూరి సుబ్బారావు, రావి నాగేశ్వరరావు, రావి రవి తదితరులు పాల్గొన్నారు.

25న పవర్ లిఫ్టింగ్ ఎంపికలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా సబ్-జూనియర్ బాల-బాలికల, జూనియర్, సీనియర్,మాస్టర్స్ స్త్రీల మరియు పురుషుల పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ సెలక్షన్స్ ఒంగోలులోని భారత జాతీయ వ్యాయామ కళాశాలలో ఈనెల 25న ఉదయం 10 గంటలకు జరుగుతాయని పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యదర్శి జి భక్తద్రుడు తెలిపారు. ఈ సెలెక్షన్స్‌లో ఎంపికైన వారు మే 31 నుంచి జూన్ 2 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగు రాష్ట్ర స్థాయి సబ్-జూనియర్ బాల బాలికల, జూనియర్, సీనియర్, మాస్టర్స్ స్త్రీలు, పురుషుల పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత పొందుతారన్నారు. సబ్-జూనియర్ బాల-బాలికల విభాగంలో 18 సంవత్సరములు లోపువారు, జూనియర్ స్త్రీలు, పురుషుల విభాగంలో విభాగంలో 18 నుండి 23 సంవత్సరములు లోపువారు, సీనియర్ స్త్రీలు, పురుషుల విభాగంలో విభాగంలో 23 మండి 40 సంవత్సరములు లోపువారు మాస్టర్స్ విభాగంలో 40 సంవత్సరములు పైబడిన వారు అర్హులన్నారు ఆసక్తి ఉన్నవారు వెంట వయస్సు ధృవీకరణ పత్రం, (ఆధార్) 2 పాస్పోర్ట్ సైజు ఫొటోస్ వారితో తీసుకురావాలన్నారు. ఇతర వివరాలకు 8142555000, 9885721140 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

అప్పుల బాధతో అల్లాడుతున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను వివరించారు. అనంతరం శోభనాదీశ్వరరావు ఫోన్లో స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు సమస్య తీవ్రతను వివరించారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఈ విషయంలో తాను తీవ్రంగా కషి చేస్తున్నానని, పొగాకు కొనుగోలు చేయడానికి కంపెనీలతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. శోభనాదీశ్వరరావు మాట్లాడుతూ అప్పు వాయిదా వేసి రెన్యువల్ చేయాలంటే ససేమిరా అని బ్యాంకర్లు రైతులపై ఒత్తిడి తేవడాన్ని ఆయన ఆక్షేపించారు. రైతులు ధైర్యంగా ఉండి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా పోరాడాలని, రైతు సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. ఢిల్లీ రైతుల పోరాటాన్ని గుర్తు చేశారు. పొగాకును రాష్ట్ర ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాలని, అలా చేసినప్పుడే పోటీతత్వంతో వ్యాపారులు ముందుకు వచ్చి కొంటారని అన్నారు. రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా పొగాకు రైతుల కోసం దశలవారీగా చేస్తున్న పోరాటాలను వివరించారు. అయినా ప్రభుత్వం మొండిగా ఉందన్నారు. జూన్ 2న వివిధ పొగాకు కంపెనీల కార్యాలయాల ముట్టడి, ముఖ్యమంత్రితో రాయబారం జరపడానికి రైతులు పెద్దసంఖ్యలో కదలిరావాలని కోరారు. అనంతరం గ్రామంలోని రైతులందరినీ కలుపుకొని స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడారు. రుణాలపైనా, బంగారం రుణాల పైనా ఒత్తిడి చేయవద్దని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, బ్యాంకు రుణాలు రెన్యువల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం నాయకులు సిహెచ్.గంగయ్య, పి.కొండయ్య, కొమ్మినేని శ్రీనివాసరావు, ఎం.డేవిడ్, ఎస్కె.రహీం, బసవయ్య, అశోక్, కాలేషా, భాస్కరరావు, శ్రీనివాసరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వధూవరులకు గొట్టిపాటి లక్ష్మీ ఆశీర్వాదం

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు మండలం, గంగదొనకొండ గ్రామంలో గురువారం పార్శపు వెంకట నారాయణ, నాగలక్ష్మీల కుమారుడు వెంకట సుబ్బయ్య, మహితను వివాహ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. వధువరులను గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ ఆశీర్వదించారు. వీరి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, పడమర గంగవరం మాజీ సర్పంచ్ దాసరి ఏడుకొండలు, గంగదొనకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు సాయి, గాలిబ్, గ్రామ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

చినుకు పడితే చిత్తడే..!

గుంతలమయమైన రోడ్డుపై వాహనదారులు ఇక్కట్లు

ప్రజాశక్తి-పామూరు: చిన్న పాటి వర్షం పడినా ఈ రోడ్డు చిత్తడిగా మారుతోంది. ఈ రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులకు, వాహనదారులకు నడుములు ఇరగాల్సిందే. పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆర్ఎంబి రోడ్డు గుంతల మ యంగా మారి ప్రయాణికు లకు ఇబ్బందులు జరుగుతు న్నా ఆర్ఎంబి అధికారులు నేటికీ స్పందించలేదు. ఈ రోడ్డున నిత్యం మండల కార్యాలయం, కరెంట్ ఆఫీస్, తహశీల్దార్ కార్యాలయం, హౌసింగ్, ఎంఈఓ, అగ్రికల్చర్, వెలుగు, ఆఫీసు ఉపాధి కార్యాలయాలు ఉన్నాయి. అధికారులు రోజుకి 10 సార్లు అటు ఇటు తిరుగుతున్న ఈ రోడ్డు గురించి పట్టించుకునే అధికారులు లేరు. మండల డెవలప్మెంట్ కార్యాలయం నుంచి కోట్ల రూపాయలు అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నా ఈ ఆర్ఎంబి నిధులకు కేటాయించ కపోవడం దురదృష్టకరమని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి నిధులు కేటాయించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించి వాహనదారులకు, ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గుంతలతో అధ్వానంగా మారిన రోడ్డు

ఇళ్లకు డోర్ నంబర్లు కేటాయిస్తాం

జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు

రాజకీయ పార్టీల ప్రతినిధులకు డిఆర్ఓ హామీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని మున్సిపాలిటీలు నగర పంచాయతీలోని ఇళ్లకు డోర్ నెంబర్లు వేయిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి బి చిన్న ఓబులేసు హామీ ఇచ్చారు. ఒంగోలు కలెక్టరేట్లోని వీడియో కాన్ఫి రెన్స్ హాలులో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నెల వారి రాజకీయ పార్టీలతో గురువారం డీఆర్వో ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లా డుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా స్థాయి లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా వేశం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క ఓటుకు ఆధార్ అను సంధానం చేసుకోవాలని, అనుసంధానం చేసుకోనివారు ఓటు ను కోల్పోతారన్నారు. జిల్లాలోని పోలింగ్ స్టేషన్లు సరిగ్గా ఉన్నది లేనిది గుర్తించటం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల సభ్యులు గతసమావేశంలో అడిగిన ప్రశ్నలకు డిఆర్ఓ సమాధానాలు చెప్పారు. చనిపోయిన వారి ఓట్లు తెలపాలని, వారి ఓట్లు తొలలగించటానికి ప్రజల సహకరించాలని కోరారు. వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలలో, నగర పంచా యతీలలో డోర్ నెంబర్ లేకపోవడం వలన కొత్తగా ఓట్లు చేర్చు కోవడానికి ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని వెంటనే డోర్ నంబ ర్లు వేయించాలని కోరారు. డీఆర్వో సమాధానమిస్తూ నగర, మున్సిపల్ కమిషనర్లకు చెప్పి డోర్ నంబర్లు వేయిస్తామని తెలి పారు. కార్యక్రమంలో కనిగిరి ఆర్డీవో కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, వెంకట శివ రామిరెడ్డి, జాన్సన్, బ్రాహయ్య, మంజునాథ్ రెడ్డి , సత్యనారాయణ, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రస న్న, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ రాజ్యలక్ష్మి, పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతి కుమార్, కాంగ్రెస్ ప్రతినిధి రసూల్, టీడీపీ ప్రతినిధి వెంకట రావు, జనసేన నగర అధ్యక్షులు మలగా రమేష్, తహశీల్దార్లు, ఎన్నికల అధికార్లు రాజశేఖర్ రెడ్డి, ఉపేంద్ర, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్వో చిన ఓబులేసు

LOST OF PASSPORT

I, Dr.P.RATNAVALI, W/o. J.MOHAN BABU,
Lingamma Street, Alluri Sita Ramaraju Veedhi, Kurnool Road, ongole Town, Prakasam District, Andhra Pradesh.
I Have Lost My Passport by me at my residence and it was expired **PASSPORT NO.S758581,** which was **issued at Dated – 23.09.1994. At Hyderabad.** The Said above Passport was Lost at my residence.
So if any person who Traced the passport were request to handover to me following address or phone.
Please inform us through the Address.
Panthagani Ratnavali, W/o. Jaladi Mohan Babu,
House No. 5-277, Lingamma Veedhi,
Alluri Sitaramaraju Street, Ongole,
Prakasam District, Andhra Pradesh – 523001.
Mobile No : 9704365096.
Mail Id : dr.ratna45@gmail.com.

CHANGE OF SURNAME

I, **MADISETTI NIRMALA** (Old name) W/o **MEDISETTI ESWARA RAO** resident of H.No.31-1-133, Near Krishna Mandiram, Trunk Road, Ongole, Prakasam District 523 001 I Have Changed my surname as **MEDISETTY NIRMALA** (New Name) W/o **MEDISETTI ESWARA RAO** Hereafter my name is known as **MEDISETTY NIRMALA** (New Name) W/o **MEDISETTI ESWARA RAO**

BEFORE THE HON'BLE SPL. COURT UNDER THE AP PROTECTION OF DEPOSITERS OF FINANCIAL ESTAB-LISHMENTS ACT, 1999 CUM PRL. DISTRICT AND SESSIONS JUDGE :: GUNTUR
Crimp.No.913/2024 IN CC No. 11/2021
(Cr.No.89/12 Ongole 1st Town P.S)
Between:
Sri. Pedamallu Krishna Kalyan....Petitioner / Auction purchaser / 3rd party
And
Competent Authority Addl. Driector General of Police CBCI, Govt. of AP and 38 Others .....Respondents
To,
R-11: Devaki Srikanth Gupta, S/o. Haranadh Babu, R/o. Door No.12-4-42, Old Bank Street, Kandukur Town, Prakasam District.

ఇందలి పై నెంబర్ కేసులోని 11వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు నుండి నోటిసులు పంపినను మీరు తీసుకొనకుండా కావలెనని కాలయాపన చేయుచున్నందున ఈ వార్తా పత్రిక ద్వారా ఈ కేసు వాయిదా విషయం మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం 10-06-2025వ తేదీన మీరు గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు ఎదుట ఉ.గం10.30ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేని యెడల సదరు కేసులోని పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 10-06-2025

పి. రాజారావు,
పిటిషనర్ తరుపున న్యాయవాది, గుంటూరు,
సెల్: 9985569554, 9490187849

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

మెరైన్ సిఐ శివన్నారాయణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని రామాయపట్నం మెరైన్ పోలీసుస్టేషన్ సిఐ జి. శివన్నారాయణ తెలిపారు. శింగరాయకొండ మండలం పాకల గ్రామ పంచాయతీ పరిధిలోని మత్స్యకార గ్రామాల్లో మెరైన్ సిబ్బంది గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా క్రాంతి నగర్, శాంతి నగర్ గ్రామాల్లో కాపులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాకిస్థాన్, ఇండియాకు మధ్య యుద్ధం నేపథ్యంలో ఎవరైనా సముద్ర తీర ప్రాంతానికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా

మత్స్యకారులతో మాట్లాడుతున్న మెరైన్ పోలీసులు

ఉండాలన్నారు. వేట నిషేధ సమయంలో వేటకు వెళ్లకూడదని తెలిపారు. తద్వారా మత్స్య సంపద పెరుగుదలకు దోహదపడుతున్నారు. తీర ప్రాంత గ్రామాలలో కొత్త వ్యక్తుల కదలికలను గమనించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెం.1093, రామాయపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలియచేయాలన్నారు. మత్స్యకారులు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ పి. ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం. శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ రాంబాబు, కోటేశ్వరరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన గేదెలు

విద్యుత్ షాక్‌తో 19 గేదెలు మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

విద్యుత్‌షాక్‌తో 19 గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన మార్కాపురం మండలం చింతకుంట గ్రామ సమీపంలోని రామిరెడ్డి నగర్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. చింతకుంట్ల గ్రామానికి చెందిన పశు పోషకులు రోజులాగే తమ గేదెలను మేత కోసం గ్రామ సమీపంలోని పొలాలకు తోలుకెళ్లారు. అక్కడ మేతమేస్తున్న క్రమంలో ఎల్‌టి లైన్ తెగి వాటిపై పడింది. దీంతో 19 గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతిచెందిన గేదెల విలువ సుమారు రూ. 13 లక్షలు ఉంటుందని బాధిత పశుపోషకులు తెలిపారు. గేదెల మృతి గురించి సమాచారం అందుకున్న పోలీసులు, పశుసంవర్థక శాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ అంకమ్మరావు తెలిపారు.

మాట్లాడుతున్న శంకరరావు

యోగాపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

యోగాతో ఆరోగ్యంగా జీవించవచ్చుని యోగా మాస్టార్ కె. శంకరరావు తెలిపారు. వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా ఉప్పుగుండూరు శాఖా గ్రంథాల యంలో కామిశెట్టి శంకరరావు విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ యోగా వల్ల ఉపయోగాలు, శరీరంలో అధిక వేడి ఉన్నప్పుడు ఎలాంటి ఆసనాలు వేయాలి, అతి చల్లదనం ఉన్నప్పుడు ఎలాంటి ఆసనాలు వేయాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఎ.ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో అన్నదానం

ప్రజాశక్తి - చీమకుర్తి

చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత శిద్దా దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం హరిహర క్షేత్రం నుంచి చీమకుర్తి పట్టణం వరకూ నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండు రంగారావు, సుధావలి దంపతులు, శిద్దా సురేష్ కుమార్ దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా కాశీ విశ్వేశ్వరరావు దంపతులు, శిద్దా ఆంజనేయ ప్రసాదరావు, శిద్దా హైమావతి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో పూజలు నిర్వహిస్తున్న శిద్దా దంపతులు

టంగుటూరులో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే పోతుల

టంగుటూరు : టంగుటూరు గ్రామ చావడి వద్ద వేంచేసియున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హనుమ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ మాజీ సర్పంచి బెల్లం జయంత్ బాబు , నాయకులు పోతుల నరసింహారావు , పోతుల రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, టంగుటూరు ఎస్ఐ నాగ మల్లేశ్వరరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కామని నాగ శ్రీను, కమిటీ నాయకుల పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సురేష్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య

పాకల గ్రామ మాజీ సర్పంచి సుందర్ రామిరెడ్డి మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామపంచాయతీ మాజీ సర్పంచి గొల్లమూడి సుందర్ రామిరెడ్డి గురువారం మతి చెందారు. సుందర్ రామిరెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం వైసిపి అభివృద్ధి కోసం కృషి చేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి, వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి తదితరులు సుందర రామిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సుందర్‌రామిరెడ్డి కుమారుడు, ఎంపిటిసి గొల్లమూడి అశోక్‌రెడ్డిని పరామర్శించారు.

మాట్లాడుతున్న అనుమోలు సాంబశివరావు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి-పొన్నలూరు

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాంబశివరావు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది లోపే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మాలపాడు ఎస్‌సి కాలనీలో రూ.70 లక్షలతో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. పొన్నలూరులో రూ. 45 లక్షలు, విప్పగుంట గ్రామంలో రూ.20 లక్షలు, చౌటపాలెంలో రూ. 25 లక్షలు, చెరుకూరులో రూ.15 లక్షలు, నాగిరెడ్డి పాలెం ఎస్‌టికాలనీలో 20 లక్షలు, రావులకొల్లులో రూ.25 లక్షలు, భోగనంపాడులో రూ. 15 లక్షలు, బాలిరెడ్డిపాలెంలో రూ.15 లక్షలు, వెంకుపాలెంలో రూ. 20 లక్షలు కలిపి మొత్తం రూ.2.70 కోట్లతో సిసి రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కర్ల కోటిరెడ్డి, మాజీ సర్పంచి పల్లపోతు ప్రసాద్, కె.అగ్రహారం సర్పంచి షేక్ చిన్న మస్తాన్, మన్నం రమణయ్య, పల్లపోతు వెంకట్రావు, దాసరి కష్టారావు, మన్నం మల్లికార్జునరావు, ఎర్ర నరేంద్ర, లక్ష్మయ్య, సుబ్బారావు, లేళ్లపల్లి లింగయ్య , టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డుగా మార్చాలి

మహాసభలో టిడిపి నాయకుల తీర్మానం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని చిన్న రస్తా సెంటర్ నుంచి మద్దిపాడు మండలం సీతారామపురం (కోష్టాలు) వరకూ 18 కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు చేయాలనే డిమాండ్ మళ్లీ తెరపై కొచ్చింది. ఈ రోడ్డు ఏర్పడితే చీమకుర్తి నుంచి జాతీయ రహదారి కోష్టాల సెంటర్ వరకూ దూరం తగ్గుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉంది. ఈ రహదారిని విస్తరించాలని గత పదేళ్లుగా చీమకుర్తి ప్రాంతంలో డిమాండ్ వినిపిస్తుంది.

చీమకుర్తి నుంచి ఒంగోలు వెళ్లాలంటే వాహన చోదకులు నిత్యం ట్రాఫిక్ తో సతమతమవుతున్నారు. అరగంట ప్రయాణానికి గంట వెచ్చించాల్సి వస్తుంది. పశ్చిమ ప్రాంతం నుంచి ఒంగోలు వెళ్లే ప్రతి వాహనం చీమకుర్తి మీదుగా వెళ్లాల్సిందే. ఈ రహదారిపై నిత్యం ట్రాఫిక్ నిలిచిపోతుంది. 2018లో అప్పటి మంత్రి శిద్దా రాఘవరావు ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని ప్రతిపాదన చేశారు. దాదాపు రూ. 25 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు చేయాలని ప్రతిపాదించారు. అందు కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసి సర్వే కూడా పూర్తి చేశారు. తర్వాత ఆ ప్రతిపాదన అమలుకు నోచలేదు. ఈ రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించడం వల్ల 18 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. పశ్చిమ ప్రాంతం వాహనాలు, సంతనూతలపాడు నియోజకవర్గంలోని మూడు మండలాలకు లింకు రోడ్డుగా అభివృద్ధి చెందుతుంది. రాజధానికి వెళ్లేందుకు గంట సమయం ఆదా అవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి చిన్న రాస్తా రోడ్డు తెరపైకి వచ్చింది. స్థానిక టిడిపి నాయకులు కాట్రగడ్డరమణయ్య, కందిమళ్ల గంగాధర్‌రావు, మన్నం ప్రసాదరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, గొల్లపూడి సుబ్బారావు ఒంగోలు విష్ణు ప్రియ కన్వెన్షన్ హాలులో నిర్వహించిన నియోజకవర్గ మహాసభలో చిన్న రాస్తా రోడ్డును డబల్ రోడ్డుగా విస్తరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. సమావేశం ఈ తీర్మానాన్ని ఆమోదించింది. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ చిన్న రాస్తా రోడ్డు అభివృద్ధికి చొరవ చూపితే నియోజకవర్గ ప్రజలకు మరియు పశ్చిమ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేకూరే అవకాశం ఉంది.

దరఖాస్తులు అందజేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బదిలీలకు(ఆన్‌లైన్‌లో) దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు రెండు సెట్ల దరఖాస్తులను తమ పరిధిలోని ఎంఇఒ కార్యాలయాల్లో అందజేయాలని డిఇఒ ఎ. కిరణ్ కుమార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న స్కూల్ అసిస్టెంట్లు ఈ నెల 25 లోపు, సెకండరీ గ్రేడ్ టీచర్లు ఈ నెల 28 లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. అదేవిధంగా సర్వీస్ రిజిస్టర్ (ఉపాధ్యాయులు వద్ద ఉన్నచో) కూడా అందజేయాలన్నారు. బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు అందరూ ఈ సూచనలు పాటించాలని ఆయన కోరారు.

సిఎస్ఆర్ నిధులతో తోపుడు బండ్లు

- పేదలకు సహాయం చేయడం హర్షణీయం
- సమాజ సేవకు దాతలు ముందుకు రావాలి
- సీఎంఆర్ఎఫ్ ఆసరాతో బాధితులకు ఊరట
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

పేదలకు సహాయం చేయడానికి సీఎస్ఆర్ నిధులతో ముందుకు రావడం హర్షణీయమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకిలో గురువారం జరిగిన మినీ మహానాడు సందర్భంగా 150 మంది లబ్ధిదారులకు ఆయన తోపుడు బళ్లను అందజేశారు. 100 మందికిపైగా సిఎం సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతో మంది సిఎం సహాయ నిధి ద్వారా ఊరట పొందుతున్నారని తెలిపారు. సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాధ్యమైందన్నారు. సమాజ సేవకు దాతలు మరింత మంది ముందుకు రావాలని కోరారు. అన్ని సందర్భాల్లో ప్రభుత్వ సహాయం అందకపోవచ్చని తెలిపారు. అటువంటి సమయాల్లో దాతలు చేసే సహాయం ఎంతో విలువైనదని అన్నారు. ఆపన్నులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన కంపెనీలు, ఎన్జీఓలు, ప్రముఖులకు ఆయన అభినందనలు తెలిపారు. సింథైట్ కంపెనీ సహకారంతో సీఎస్ఆర్ నిధులతో 112 మందికి, గ్రీన్ కో గ్రూప్ సహకారంతో 38 మందికి తోపుడు బళ్లు అందించామని అన్నారు. మిగిలిన వారికి కూడా వచ్చే నెలలో అందిస్తామని చెప్పారు. దాతల సహాయంతో ఈపాటికే 40 త్రిచక్ర మోటారు వాహనాలు అందించామని తెలిపారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ చేశామని తెలిపారు. జూన్, జులై నెలలో మరో 100 మందికిపైగా విద్యార్థినులకు సైకిళ్లను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. తోపుడు బళ్లు, త్రిచక్ర మోటారు వాహనాలు పొందిన పేదలకు ఆర్థిక చేయూత లభించినట్లు అవుతుందని అన్నారు. వారంతా తమ కాళ్లపై తామే నిలబడి సమాజంలో ఇతరులతో సమానంగా గౌరవంగా బతికే అవకాశం లభిస్తుందని తెలిపారు. బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో తుపాను సమయాల్లో రూ.1.20 కోట్లతో 300 కుటుంబాలకు బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలు సింథైట్ కంపెనీ సమకూర్చిందని చెప్పారు. కమ్యూనిటీ హాళ్లు, బస్ షెల్టర్లనూ వివిధ కంపెనీల సహకారంతో సీఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖ నుండి పేదలను ఆదుకోవడానికి సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. రూ.5కోట్ల విద్యుత్ శాఖ సీఎస్ఆర్ నిధులతో నియోజకవర్గ పరిధిలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాన్ని చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపి కృష్ణ ప్రసాద్, కార్యకర్తలు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ వెంకటరావు అంత్యక్రియలు

కామ్రేడ్ వెంకట్రావుకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పంగులూరు

సిపిఎం నాయకుడు కామ్రేడ్ సంపంగల వెంకట్రావు అంత్యక్రియలు గురువారం జరిగాయి. కుటుంబ సభ్యులు, సిపిఎం నాయకులు, బంధువులు, శ్రేయోభిలాషులు అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. జాతీయ రహదారిపై ముప్పవరం, జాగర్ల మూడి వారి పాలెం గ్రామాల మధ్య బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొండమూరు గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు కామ్రేడ్ సంపెంగల వెంకట రావు తోపాటు నెల్లూరు జిల్లాకు చెందిన దిలీప్ కూడా మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం అనంతరం వెంకటరావు మృతదేహాన్ని గురువారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామమైన కొండమూరుకు తీసుకొచ్చారు. మృతదేహం ఇంటికి చేరగానే బంధువులు, శ్రేయోభిలాషులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వెంకట రావు మృత దేహంపై సిపిఎం జెండాను కప్పి సిపిఎం సీనియర్ నాయకులు నాగపోయిన రంగారావు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకట్రావు సిపిఎంను నమ్మి చివరిదాకా పార్టీలో కొనసాగారని, గ్రామంలో పార్టీకి ఒక అడ్రస్‌గా నిలిచారని అన్నారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఆయన ఉండేవారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని విడిచిపెట్టకుండా నికరంగా నిలబడి పనిచేశారని కొనియాడారు. పార్టీకి వెంకటరావు వంటి నిబద్ధత కలిగిన వ్యక్తులు ఎంతో అవసరమని అన్నారు. కష్ట జీవుల పక్షాన పనిచేసే వెంకటరావు వంటి వ్యక్తులు కావాలని, యువకులు వెంకట్రావు ఆదర్శాలను పాటించాలని కోరారు. అనంతరం జోహార్ కామ్రేడ్ వెంకట్రావు అంటూ నినాదాలు చేస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రాయిని వినోద్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు, నాయకులు గుడిపాటి మల్లారెడ్డి, చక్రవరం రామచంద్రరాజు, తలపనేని సుబ్బారావు, పోతుగంటి ఆదుంసాహెబ్, జి తిరుపాలు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు రైతుకు అండగా ప్రభుత్వం

- పొగాకు కొనుగోలుపై కార్యాచరణ
- 24న బర్లీ రైతులతో మంత్రుల ముఖాముఖి
- అచ్చెన్న, నిమ్మల, గొట్టిపాటి, డోలా పర్యటన

టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నల్లబర్లీ పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేసిందని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు తెలిపారు. అందులో భాగంగా పొగాకు రైతులను ఆదుకునేందుకు రైతుల వద్ద ఉన్న నిల్వలు కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారని, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, నిమ్మల రామానాయుడుతో ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయన ఆలోచన కనుగొనంగా రైతులను ఆదుకునేందుకు, బర్లీ రైతులకు న్యాయం చేసేలా ఈ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 24న ఉదయం 10.30 గంటలకు ఇసుక దర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయానికి రానున్నట్లు తెలిపారు. మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, వ్యవసాయ అధికారులు, మార్క్ ఫెడ్, పొగాకు బోర్డు అధికారులు, కంపెనీల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. మంత్రుల బృంధం రైతుల సమస్యలపై క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈపాటికే రైతుల వద్ద నిల్వల అంచనా కోసం అధికారులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు, అధికారులు, కంపెనీలు రైతులతో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నారు. ప్రతి రైతుకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందని ఎంఎల్ఎ తెలిపారు.


చెక్కులు అందజేస్తున్న మంత్రి

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న 100 మంది లబ్ధిదారులకు రూ.60.55 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం అందించారు. పట్టణంలో జీవనం సాగించే చిరు వ్యాపారస్తులకు సింథైట్ స్వచ్ఛంద సంస్థ, గ్రీన్ కో సంస్థ సీఎస్ఐఆర్ నిధుల సహకారంతో 150 మందికి తోపుడు బళ్ళు పంపిణి చేశారు. మే 27, 28, 29తేదీల్లో కడప గడపలో తెలుగుదేశం మహానాడు సందర్భంగా పట్టణంలోని కామేపల్లి కల్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ మహానాడులో ఆయన మాట్లాడారు. బాపట్ల ఎంపి కృష్ణ ప్రసాద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ చర్చించారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ఎఫ్ఎ శ్రీనివాసరావు

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని జాగర్లమూడి గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై గురువారం అవగాహన, డిమానిస్ట్రేషన్ నిర్వహించారు. బాపట్ల మార్కెటింగ్ ఎన్ఎఫ్ ఎ శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో పీఎండీ ఎస్ సాగు చేయడం వలన భూమి సారవంతంగా మారి భూమికి కావలసిన పోషకాలు అన్ని పిఎండిఎస్ (ప్రీ మాన్ సున్ డ్రై సోయింగ్) అందిస్తుందని తెలిపారు. వివిధ రకాల పంటలు సాగు చేయడం వలన పంట మార్పిడి జరిగి ఒక్కొక్క వేరు వ్యవస్థలో ఉండే ఒక పోషకాలు భూమికి అందుతాయని, దాని ద్వారా రైతుకు పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక లాభాలు పొందుతారని తెలిపారు. జాగర్లమూడి యూనిట్ ఇన్చార్జ్ అల్లాడి కోటిబాబు పిఎండిఎస్ తయారు చేసి రైతులకు వివరించారు. కార్యక్రమంలో పర్చూరు డివిజన్ ఎంటి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి ఐసిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతున్న లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ముద్ర రుణాల లబ్దిదారులు 66 మందికి రూ.96.75 లక్షల విలువైన చెక్కును గురువారం అందజేశారు. కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ ఎడి నాగమల్లేశ్వరరావు, బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, ఎపిఎం మధు, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, తెలుగుదేశం సీనియర్ నాయకులు వీరభద్రయ్య పాల్గొన్నారు.

పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని వింజనంపాడులో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వింజనంపాడు నుండి తిమ్మ రాజు పాలెం వరకు రోడ్డు నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. తన హామీ మేరకు నూతన రోడ్డు నిర్మాణం, మర మ్మత్తులకు రూ.7.50 కోట్లు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో రోడ్ల అభివృద్ధికి శాసన సభ్యులు శ్రద్ధ తీసుకుని నిధులు కేటాయించడంతోపాటు యుద్ధప్రాతిపదికన పనులు చేయిస్తుండటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో గుంటల రోడ్లలో నరకం చూశామని, కనీసం గుంటల్లో తట్టెడు మట్టికూడా వేయ లేదని ఆరోపించారు. గుంటల రోడ్లలో అనేక మంది ప్రమాదాలకు గురయ్యారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధీర్, రంగారావు, వీరయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, శ్రీను, సుబ్బారావు, బెనర్జీ, మధు, రాజు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాత హరిబాబు

మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి రాత్రి ముఖ మండపం నిర్మాణానికి అద్దంకి పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన కాకాని హరిబాబు, సీతమ్మ దంపతులు రూ.1,11,116, పట్టణానికి చెందిన బండారు వెంకటప్పయ్య జ్ఞాపకార్థం ధర్మపత్ని వెంకట రామనుజమ్మ రూ.1,01,116, పట్టణానికి చెందిన పంగా రజిని కుమార్ జ్ఞాపకార్థం ధర్మపత్ని పద్మజానాయుడు రూ.1,01,116, పట్టణానికి చెందిన రాతమల్లి మోహన్ కృష్ణ సాయి, మహాలక్ష్మి దంపతులు రూ.1 లక్ష, జె పంగులూరు మండలం కశ్యాపురం గ్రామానికి చెందిన మక్కెన వెంకటరత్నం, చింపరయ్య జ్ఞాపకార్థం మక్కెన నాగబ్రహ్మం రూ.1.01116 విరాళాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి తిమ్మనాయుడుకు గురువారం అందించారు. వారి కుటుంబ సభ్యులు హరిబాబు, మదన్మోహన్, చల్లగుండ్ల నరేంద్ర, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించి..

పొగాకు రైతులను ఆదుకోవాలి

- లోగ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కొండపి

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని, బోర్డు జోక్యం చేసుకొని రూ.1,000 కోట్లు కేటాయించి ప్రభుత్వ సంస్థల ద్వారా పొగాకు కొనుగోలు జరపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. కొండపి పొగాకు వేలం కేంద్రాన్ని రైతు సంఘం నాయకులు శుక్రవారం సందర్శించి వేలం నిర్వాహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుజ్జారి జయంతి బాబు, కార్యదర్శి పమిడి వెంకటరావు, జిల్లా నాయకుడు ఎస్‌కె.మాబు మాట్లాడుతూ రైతులు వేలానికి తెస్తున్న బేళ్లలో 50 శాతం తిరస్కరించడం వల్ల రైతులకు ఎంత నష్టం కలుగుతుందో తెలుసా అని వేలం నిర్వాహకులను ప్రశ్నించారు. కిలో పొగాకు కనిష్ట ధర రూ.200 తగ్గించడం దారుణమన్నారు. గత ఏడాది కిలో

వేలం నిర్వహణ అధికారితో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

పొగాకు కనిష్ట ధర రూ.265 పలికినట్లు తెలిపారు. గత ఏడాది సగటు ధరకు 25 శాతం పెంచి ఈ ఏడాది కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగినా దిగుబడి తగ్గినట్లు తెలిపారు. అనుమతించిన మేరకు కొనుగోలు చేయనప్పుడు ఎందుకు అనుమతించాలని అధికారులు, బయ్యర్లను రైతు సంఘం నేతలు ప్రశ్నించారు. మార్కెట్ ఇదే రీతిలో కొనసాగితే ఒక్కొక్క బ్యారెన్‌కు రూ.4 లక్షల నుంచి 5 రూ. లక్షల వరకు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కౌలు రైతు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. బ్రౌన్ కలర్ పొగాకును క్వింటా 28 వేలకు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. కంపెనీలు రూ.20 మించి కొనుగోలు చేయక పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు.పొగాకు వేలం ప్రారంభంలో కిలో పొగాకు కనిష్ట ధర రూ. 240 ఉండగా రూ.200 పడిపోయినట్లు తెలిపారు. బయ్యర్లు సిండికేట్ కావడం వల్లే ఇలా జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మార్‌ఫెడ్ సంస్థను రంగంలో దించి పొగాకు కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీనివాసులు, ముప్పరాజు చిన్న బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కేజీ.మస్తాన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటిపై వస్తున్న కథనాలు అవాస్తం

- విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందొద్దు
- మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

ఒంగోలులో ట్రిపుల్ ఐటి కళాశాల క్యాంపస్ రద్దు చేస్తున్నట్లు కొన్ని పత్రికల్లో వస్తున్న కథనాలు అవాస్తవమని, ఈ విషయంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గత కొద్ది రోజులుగా ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్ రద్దు చేస్తున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాల దష్ట్యా ఈ అంశంపై ట్రిపుల్ ఐటి క్యాంపస్ అధికారులతో తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్షించారు. ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు సంబంధించిన అన్ని విషయాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఒంగోలులో ట్రిపుల్ ఐటి క్యాంపస్‌ను రావ్ అండ్ నాయుడు ఇంజినీరింగ్ కాలేజ్, ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతస్తుం రావ్ అండ్ నాయుడు కాలేజీ యాజమాన్యం లీజుకు నిరాకరిస్తున్నట్లు తెలిపారు. అందువల్ల రావు అండ్ నాయుడు కళాశాలలో మొదటి సంవత్సరం విద్యనభ్యసించే ఇంజినీరింగ్ విద్యార్థులను మాత్రమే

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటిక్యాంపస్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ఎన్ కాలేజీలో ఇంజినీరింగ్ విద్యనభ్యసించే సెకండ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు యథావిధిగా ఇక్కడే కొనసాగుతారని తెలిపారు. విద్యార్థుల తల్లి తండ్రులు ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఐటి క్యాంపస్‌కు భవనాలు నిర్మించకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొన్నట్లు తెలిపారు. కొత్త భవనాలు నిర్మించే వరకూ ఈ సర్దుబాటు కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ఉపసంహరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు నగరంలో గృహ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియను తక్షణమే ఉపసంహరించాలని సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటన తెలిపారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. బిగించిన స్మార్ట్ మీటర్లు పీకివేయాలని ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి బాటలోఒనే నడవడం ప్రజలను వంచించడమే నని విమర్శించారు. వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించి, కోర్టుల్లో కేసులు వేసిన టిడిపి నేతలు అధికారంలోకి రాగానే ఈ విషయాన్ని మరచి పోయారా అని ఆయన ప్రశ్నించారు?. అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు' ఎట్టమని, రద్దు చేస్తామని ప్రజల్ని నమ్మించి తీరా అధికారం చేపట్టిన తరువాత హామీలు మరచి పోవడం నమ్మక ద్రోహమని ఆయన విమర్శించారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే మొబైల్ పోన్ల రీఛార్జీ తరహాలో నెల, 3 నెలల ప్యాకేజీతో ముందుగానే రీఛార్జి చేసుకోవాల్సి వస్తుందన్నారు. రీఛార్జి నగదు అయిపోయిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారని తెలిపారు. ప్రజలను నడ్డివిరిచే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అందరూ వ్యతిరేకించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రశాంతంగా సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు డిఇఒ ఎ. కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన మాథ్స్ పరీక్షకు 36 కేంద్రాల్లో 3,875 మందికిగాను 3527 మంది హాజరు కాగా 348 మంది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. ఓపెన్ స్కూల్ పదో తరగతి మాథ్స్ పరీక్షకు 1021 మందికి 841 మంది హాజరు కాగా 189 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఐసిహెచ్ పరీక్షకు ఒకరికి గానూ ఒకరు హాజరైనట్లు తెలిపారు. ఇంటర్ ఫిజిక్స్ పరీక్షకు 1515 మందికి గాను 1338 మంది హాజరు కాగా 177 మంది గైర్హాజరైనటుల డిఇఒ తెలిపారు. పొలిటికల్ సైన్స్ పరీక్షకు 550 మందికి 466 మంది హాజరు కాగా 84 గైర్హాజరైనట్లు తెలిపారు. 27 పరీక్షా కేంద్రాలలో డిఇఒ, స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేసినట్లు డిఇఒ తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కొండపి : కొండపి మండలం దాసిరెడ్డి పాలెం ఎంపిపి స్కూల్ విద్యార్థులు ఎపిఆర్ఎస్ ప్రవేశ పరీక్షలో సత్తా ఐదో తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆ రశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.ఆంజనేయులు తెలిపారు. నలమాల నిషిత అమ్మనబ్రోలులోని ఎపి ఆర్ఎస్ పాఠశాలకు, ఎన్.జ్ఞానేశ్వర్. ఎన్. నర సింహరాజు, ఎ.జ్ఞానేశ్వర్ సంతనూతలపాడు, ఎన్.పవన్‌కుమార్ గుంటూరు, అఖిల్‌కుమార్ నెల్లూరు ఎపిఆర్ఎస్ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

జెవివి జిల్లా కార్యదర్శి జయప్రకాష్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యార్థులు మూఢనమ్మకాలు విడనాడి శాస్త్రీయంగా అలోచిం చాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సిహెచ్. జయప్రకాష్ తెలిపారు. ప్రకాశం బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంలో భగత్ సింగ్ కాలనీలో భగత్ సింగ్ చిల్డ్రన్స్ క్లబ్ సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. మే 4న 30 మంది విద్యార్థులతో ప్రారంభించిన ఈ క్యాంప్ 18 రోజులపాటు సరదాగా, విజ్ఞాన దాయకంగా నిర్వహించినట్లు నిర్వాహకులు ప్రకటించారు. డివైఎఫ్ఐ నగర నాయకుడు కె.వంశీధర్ అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో జయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో బాగా రాణిం చాలన్నారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ దక్పథం కలిగి వుండాలన్నారు. జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. డివైఎఫ్ఐ నగర నాయకులు ఉసురుపాటి కిరణ్ మాట్లాడుతూ 18 రోజుల పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ చదవడం, రాయడంతో పాటు హ్యాండ్

బాలలను అభినందిస్తున్న నిర్వాహకులు

రైటింగ్ , స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ ,క్రాఫ్టింగ్ తదితర అంశాలను నేర్పించినట్లు తెలిపారు. క్యాంప్ నిర్వా హకురాలు రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ నిరుపేదలు నివసించే ప్రాంతంలో సమ్మర్ క్యాంప్ డబ్బులు కట్టి చదువుకోలేని పేద పిల్లలకు ఎంతగానో ఉపయోగపడినట్లు పేర్కొన్నారు. సమ్మర్ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీషు బోధించిన కిరణ్ ,మ్యాజిక్ నేర్పిన రంగారెడ్డి,క్యాంపు నిర్వహించుకునేందుకు ఇల్లు కేటాయించిన కుమారికి కమిటీ ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహణ కమిటీ సభ్యులు కెఎఫ్. .బాబు , వై.దానియేలు, శ్రీనివాసులు, విజయమ్మ ,భావనారాయణ పాల్గొన్నారు

ఆందోళనలో పాల్గొన్న సిహెచ్ఒలు

వినూత్న రీతిలో సిహెచ్‌ఒల ఆందోళన

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సిఎం గారూ మా వైపు చూడండి, మాగోడు ఆలకించండి అంటూ వినూత్న రీతిలో సిహెచ్‌ఒలు ఆందోళన చేపట్టారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో (విలేజ్ హెల్త్ క్లినిక్లలో) పనిచేస్తున్న హెల్త్ ప్రొవైడర్లు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సహాయం అందక గ్రామీణ ప్రజలు ఆర్ఎంపిలను , కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లలేక ఇబ్బందులు పడుతూ ఉంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందే తప్ప, సిహెచ్‌ఒల సమస్యలు పరిష్కరించి వారి సేవలు ఉపయోగించుకోవాలనే ఆలోచనలో లేదని విమర్శించారు. సిహెచ్‌ఒల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ తీసుకాకపోవడం దారుణమని ఆరోపించారు. సిహెచ్‌ఒల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి వైద్యశాఖ మంత్రి, నారా లోకేష్ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మందగిరి రాజేష్ జిల్లా నాయకులు గంట ప్రసన్న,కామేష్, జీవన జ్యోతి, రామాంజనేయులు, సిహెచ్‌ఒలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌కు కేక్ తినిపిస్తున్న వైఎస్. జగన్

రాజీవ్‌కు జగన్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్‌కు ఆ పార్టీ అధినేత వైఎస్. జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాజీవ్ తన పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు పొందారు.

ప్రతి రైతుకు న్యాయమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

నల్లబర్లీ పొగాకు రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. నల్లబర్లీ పొగాకు కొనుగోలు సమస్యపై ప్రభుత్వం స్పందించి మంత్రివర్గ ఉప సంఘం గురువారం ఏర్పాటు చేసింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వద్ద ఉన్న పొగాకు నిల్వలపై లోతైన నిర్ధారణ చేపట్టేందుకు అవసరమైన చర్యలకు వ్యవసాయ ఉన్నతాధికారులు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క బర్లి రైతుకు నష్టం జరగరాదనే ప్రభుత్వ ఆకాంక్షను, సీఎం చంద్రబాబు సూచనలను అధికారుల వద్ద వ్యక్తం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. రాజకీయ వివక్ష లేకుండా అర్హులైన ప్రతి రైతు పంట నిల్వలు నమోదు చేసి తీరాలని అన్నారు. ఆర్ఎస్కె పరిధిలోని క్రాప్ డేటా ఆధారంగా రైతుల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. సాగు విస్తీర్ణం, పంట ఉత్పత్తి, పంట నిల్వ, విక్రయాలు నమోదు చేయాలని అన్నారు. మూడు రోజుల్లో సమగ్ర వివరాలు నమోదు చేపట్టాలని సూచించారు. నియోజకవర్గంలో అత్యధికంగా నల్లబర్లీ సాగు జరిగిందని, రైతాంగానికి మేలు చేకూరేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వివరించారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నల్లబర్లీ పొగాకు రైతుల సమస్యను తమ ప్రభుత్వం పట్టించుకోని న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

నల్లబర్లీ పొగాకు రైతు సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతులకు అండగా భరోసాగా నిలుస్తున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయశాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి సమస్య తీవ్రతను వెల్లడించారు. పట్టుబట్టి మరి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు, పొగాకు కంపెనీలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించారు. వెంటనే పొగాకు కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక మానిటరింగ్ సేల్ ఏర్పాటు చేసేలా కృషి చేశారు. తర్వాత కంపెనీలు పంట కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో రైతుల వేదనకు స్పందించిన ఆయన ప్రభుత్వం పెద్దలతో మాట్లాడారు. నేరుగా రైతు చెంతకే ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ వచ్చి సమస్యలు తెలుసుకునేలా ప్రభుత్వంపై వత్తిడి చేశారు. టొబాకో బోర్డ్ చైర్మన్ కలిసి పంట నిల్వలు గత ఐదేళ్ల పొగాకు ధరలు, దిగుబడికి సంబంధించి ప్రత్యేక వివరాలు అందజేశారు. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలవాలని కోరారు.

భీమవరంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు

సుబ్బమ్మ (ఫైల్)

మండలంలోని భీమవరంలో చెన్నుపాటి సుబ్బమ్మ (80) వృద్ధాప్య రీత్యా అనారోగ్యంతో మరణించారు. ఆమె కుటుంబ సభ్యులు ఆమె కళ్ళ కార్నియను దానం చేశారు. గుంటూరు పెదకాకానికి చెందిన శంకర్ నేత్రవైద్యశాల వైద్యులు గురువారం వచ్చి కార్నియా సేకరించారు. ఆమె భర్త వెంకయ్య, కుమారులు స్వామి, శ్రీరామమూర్తి, రామారావు, కుమార్తెలు, భారతమ్మ, రాఘవమ్మను రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు మోహనరావు, వెంకటేశ్వర్లు, సాంబశివరావు, రఫీ అభినందించారు.

పొగాకు క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం

ప్రజాశక్తి - ఇంకొల్లు

నల్లబర్లీ పొగాకు సాగుతో పాటు రైతులు ఇబ్బంది పడుతున్న పంటలకు డిమాండ్ తక్కువగా ఉన్నందున వాటిని క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం ఉన్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు సూచన ప్రాయంగా మంత్రుల సమీక్ష సమావేశంలో మాట్లాడినట్లు తెలుస్తోంది. కంపెనీలు, వ్యాపారులు పొగాకు ఉత్పత్తి ఎక్కువగా ఉందనే సాకు చెప్పి కొనుగోలుకు వివిధ రకాలుగా ఆటంకాలు చేస్తున్నందువలన, మార్కెట్లో డిమాండ్ లేనందువలన వచ్చే సంవత్సరం పొగాకు క్రాప్ హాలిడే (పంట సాగు చేయకుండా ఉండటం) ప్రకటించే అవకాశం కూడా ఉందని సీఎం చెప్పినట్లు తెలుస్తోంది. డిమాండ్ తక్కువగా ఉన్న పంటల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నందున రైతులు నష్టపోతున్న పంటలు క్రాప్ హాలిడే ప్రకటించవచ్చుని తెలిసింది. వ్యాపారుల దగాతో మోసపోతున్నందున రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో నష్టపోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది.

పింఛన్లు పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సామాజిక పింఛన్లలో లోకో మోటర్ లోపంతో వికలాంగుల పెన్షన్ పొందుతున్న లబ్దిదారులకు పునః పరిశీలన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. వికలాంగుల పింఛన్లను కొందరు అనర్హులు పొందుచున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చినందు కలెక్టరు ఆదేశాల మేరకు మండల పరిధిలో లోకోమోటర్ లోపంతో పెన్షన్ తీసుకుంటున్న 863 మందికి రేపల్లె ఏరియా హాస్పిటల్లో ఈ నెల 22 నుండి జూలై మొదటి వారం వరకు షెడ్యూల్ ప్రకారం పరీక్షలు జరుగుతాయని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. పెన్షన్ దారులకు ముందుగానే సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్స్ నోటీసులు అందచేస్తారని తెలిపారు. నోటిసులో పెన్షన్ దారుడు హాజరు కావాల్సిన తేది, సమయం ఉంటుందని తెలిపారు. కావున సంబం దించిన పెన్షన్ దారులు వారికి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం హాజరు కావాలని కోరారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం హాజరు కానీ వారికి వచ్చే నెలలో పెన్షన్ను తాత్కాలికంగా నిలిపి వేస్తారని తెలిపారు.

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక అలంకరణ

శింగరకొండలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

హనుమాన్ జయంతి సందర్భంగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. కార్యక్రమంలో విమాన శిఖరం నిర్మాణ దాత నలమలపు విజయ భాస్కర్రెడ్డి ధర్మపత్ని శ్రీదేవి, మదమంచి తిమ్మనాయుడు ధర్మపత్ని రిషిత భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని మాధవస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా విశేష అలంకరణ చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

పండ్ల మార్కెట్లో ఆకస్మిక తనిఖీ

రసాయనాలతో పండ్లను మాగిస్తే చర్యలు తీసుకుంటామన్న ఫుడ్సేఫ్టి ఆధికారి ప్రణీత్

ప్రజాశక్తి - చీరాల

మార్కెట్లో పండ్లు పరిశీలిస్తున్న ఫుడ్సేఫ్టీ ఆధికారి ప్రతాప్

పండ్ల దుకాణ దారులు ప్రజలు కొనుగోలు చేసే పండ్లలో రసాయనాలు, వివిధ రకాల పౌడర్లు వాడి వాటిని మాగ పెట్టి విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్సేఫ్టి ఆధికారి ప్రణీత్ హెచ్చరించారు. స్థానిక పండ్ల మార్కెట్లో ఫుడ్సేఫ్టి ఆధికారులు సిబ్బందితో గురువారం అకస్మిక తనిఖీలు చేశారు. మార్కెట్ సెంటర్లోని 10 హెూల్ సేల్, రిటైల్ పండ్ల దుకాణల్లో తనిఖీలు నిర్వహించారు. మామిడి, యాపిల్స్, అరటి పండ్ల దుకాణాల్లో శాంపిల్స్ సేకరించారు. పండ్లు మాగబెట్టేందుకు ప్రజలకు హనికలిగించే కెమికల్స్, ఇతర పదార్ధల పౌడర్ వాడుతున్నాట్లు గుర్తించామని అన్నారు. ఈ ఘటనలపై తమకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి మేలైన పండ్లను కొనుగోలు చేసుకొని అనారోగ్యంపాలు కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పలు దుకాణలకు నోటీసులు అందజేశారు.

విద్యుత్ ఉపకేంద్రంలో నూతన ఫీడర్ ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య

విద్యుత్ ఉపకేంద్రంలో కొత్తగా నిర్మించిన ఫీడర్ బ్రేకర్ను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందిళ్లపల్లి విద్యుత్ ఉప కేంద్రంలో గత కొంత కాలంగా పనిచేయని ఫీడర్ బ్రేకర్ స్థానంలో నూతన ఫీడర్ బ్రేకర్ను రూ.11 లక్షలతో నిర్మించి ప్రారంభించినట్లు తెలిపారు. బ్రేకర్ పాడైపోవడంతో పందిళ్ళపల్లి గ్రామానికి రామన్నపేట విద్యుత్ ఉపకేంద్రం నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. పందిళ్ళపల్లి ప్రజలకు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఎక్కువగా ఉండేవని, సమస్యను తమ దృష్టికి తెచ్చిన వెంటనే అధికారులతో చర్చించి మూడు రోజుల్లోనే నూతన బ్రేకర్ మంజూరు చేయించినట్లు తెలిపారు. దీని వలన పందిళ్ళపల్లి ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా ఇవ్వవచ్చని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులు 16వేల మందికి సోలార్ ప్యానల్స్ రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. చీరాల ఎఇ కె జాన్ థామస్ మాట్లాడుతూ పిఎం సూర్యగర్ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ రూఫ్ టాప్ మీద సోలార్ ప్యానల్స్ నిర్మించి విద్యుత్ ఉత్పత్తి చేసుకొవచ్చని అన్నారు. విద్యుత్ బిల్లు తగ్గించుకోవచ్చని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో ఒక కిలోవాట్కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లు, ఆ పైన రూ.78 వేలు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోలని కోరారు. కార్యక్రమంలో చీరాల డిఇఇ పి శ్రీనివాసరావు, వేటపాలెం రూరల్ ఎఇ వి భాస్కరరావు పాల్గొన్నారు.

క్రీస్తు లూథరన్ నూతన చర్చి ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

శివప్రసాద్కు స్వాగతం పలుకుతున్న పెద్దలు

మండలంలోని మోర్తోట పంచాయతీ జంగాలపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు లూథరన్ దేవాలయం గురువారం టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ చర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్, నిర్వాహకులు శివప్రసాద్ను ఘనంగా సత్కరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవజనుల నుద్దేశించి పాస్టర్ క్రీస్తు బోధనలు వివరించారు. కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓగిబోయిన వెంకట్ యాదవ్, కంతేటి శివరామకృష్ణ, లింగినేని కృష్ణప్రసాద్, కనగాల బాపయ్య, వీరమాచినేని కృష్ణరావు, గ్రామస్తులు పాస్టర్లు పాల్గొన్నారు.

కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న రోడ్డు

చెరువును తలపిస్తున్న రోడ్డు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు – పర్చూరు పాత మద్రాసు రోడ్డుపై ప్రయాణం నరకయాతనగా మారింది. నూతలపాడు, వంకాయలపాడు నుంచి ఇంకొల్లు ఆంజనేయస్వామి గుడి వరకు రోడ్డు గోతులమయమైంది. కొద్దిపాటి వర్షానికే గుంటల్లో నీరు నిలబడి చెరువలను తలపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత సంక్రాంత్రి పండగలోపే రోడ్లన్నీ మరమ్మత్తులు పూర్తి చేయాలని, గుంటలు పూడ్చాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించినప్పటికీ ఇంకొల్లు, పర్చూరు పాత మద్రాసు రోడ్డులో వంకాయలపాడు నుంచి ఇంకోల్లు వరకు అలాంటి చర్యలేమీ చేపట్టలేదు. ఇదిఇలా ఉంటే ఇంకొల్లు ఆంజనేయ స్వామి గుడి రావి చెట్టు సమీపాన సిమెంటు రోడ్డు, తారు రోడ్డు మధ్య కొద్దిపాటి వర్షానికి నీళ్ల నిలబడి రోడ్డు చెరువునున తలపిస్తుంది. కనీసం రోడ్డు మరమ్మత్తులు చేపట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇమాం హుస్సేన్ను అభినందిస్తున్న అశోక్ బాబు

ఇమాం హుస్సేన్కు అభినందనులు

ప్రజాశక్తి - వేమూరు

అమర్తలూరు గ్రామానికి చెందిన షేక్ ఇమాం హుస్సేన్ వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్గా నియమితులైన సందర్భంగా వైసిపి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా షేక్ ఇమాం హుస్సేన్ నియోజకవర్గంలోని పలువురు వైసిపి నాయకులతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇన్ఛార్జి వరికూటి అశోక్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఇమాం హుస్సేన్ను శాలువాతో సత్కరించారు. అశోక్ బాబు మాట్లాడుతూ యువ నాయకుడు హుస్సేన్కు మైనారిటీ సెల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్గా పదవి రావడం సంతోషకరమని, వైసిపిలో కష్టానికి తగ్గ ఫలితం ఉంటుందని అన్నారు. హుస్సేన్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి, పార్టీ పటిష్టతకు కృషి చేసి రానున్న రోజుల్లో వైఎస్ జగన్మోహన్రెడ్డి, అశోక్ బాబును గెలిపించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

'మీ రోగమే మా భాగ్యం' అంటున్న ఆర్ఎంపిలు

- నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు
- అధిక డోసేజ్‌తో దెబ్బతింటున్న రోగుల ఆరోగ్యం
- నియోజకవరంలో నకిలీలపై కొరవడిన నిఘా

ప్రజాశక్తి - రేపల్లె

ఆర్ఎంపీలు, పీఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. మాత్రలు రాసివ్వకూడదు. వైద్యం చేయకూడదు. గ్రామాల్లో తక్షణం ఫస్టు ఎయిడ్ జరిగాక రోగులు నిపుణులైన డాక్టర్ల వద్దకు వెళ్లాల్సి ఉంది. వీరు డాక్టర్లుగా పేరు పెట్టుకోకూడదు. క్లినిక్ అని బోర్డులూ ఏర్పాటు చేసుకోరాదు. కానీ నియోజకవర్గంలో ఆర్ఎంపిలు, పిఎంపిలు గర్భిణులకు స్కానింగ్ నుంచి అబార్షన్ల వరకు, జ్వరాలు, ఇతరత్రా వ్యాధులకూ చికిత్స చేసేస్తున్నారు. క్లినిక్‌లు పెట్టుకుని మందులూ రాసిస్తున్నారు. సందట్లో సడేమియా అంటూ ప్రాక్టీషనర్లు కాని వారూ నకిలీ సర్టిఫికెట్లతో వైద్యం చేసేస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వైద్యం పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఆర్ఎంపిలు వైద్యం చేస్తుండగా మరికొందరు అనుమతులు లేకుండా క్లీనిక్‌లు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ల్యాబ్‌లను, పడకలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ ఎంబిబిఎస్ వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనికి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఆర్ఎంపిలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు

నియోజకవర్గంలో దాదాపు 150 మందికిపైగా ఆర్ఎంపీలు ఉన్నారు. వీరు ప్రాథమ చికిత్స మాత్రమే చేయాలి. ప్రథమ చికిత్స కేంద్రానికి ఎలాంటి పేరు పెట్టకూడదు. అతని పేరు కూడా డాక్టర్‌గా రాసుకో కూడదు. కట్లు కట్టడం, సెలెన్ ఎక్కించడం, ఇంజక్షన్‌లు వేయడం చేయకూడదు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు వైద్య చికిత్సలు చేయకూడదు. రక్త పరీక్షలు చేయడానికి ల్యాబ్‌లు, చికిత్స కోసం పడకలు ఏర్పాటు చేయకూడదు. అలాగే షుగరు, రక్త పరీక్షల తోపాటు స్కానింగ్ తీసుకోవాలని ఎలాంటి సిఫారసులు చేయకూ డదు. వీటన్నింటికి విరుద్ధంగా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు ఆర్ఎంపీలు వైద్యం పేరుతో దోచుకుంటున్నారు.

నకిలీలపై కొరవడిన నిఘా

గ్రామీణ ప్రాంతాల్లో, తీర ప్రాంత ప్రజలకు టైఫాయిడ్, మలేరియా, డెంగీ, ఇతర వ్యాధుల బారిన పడుతున్న సమయంలో ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నారు. ఇటీవల జిల్లాలో కొందరు పట్టణ ప్రాంతాల్లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంత కాలంగా పనిచేసిన వ్యక్తులు తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలుగా అవతారం ఎత్తుతున్నారు. అరకొర వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. రక్త, మూత్ర పరీక్షలు చేయించుకోవాలని ల్యాబ్ టెక్నిషియన్‌లతో పర్సంటేజీలు మాట్లాడుకుని రోగులను దోచుకుంటున్నారు. పట్టణం కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులతో కుమ్మక్కై రోగులను రెఫర్ చేస్తూ బిల్లులో 20శాతం నుంచి 30శాతం వరకు కమీషన్లు తీసుకుంటున్నారు. గతంలో ఆర్ఎంపీల వైద్యం వికటించి రోగులు మృతి చెందిన సంఘటనలు లేకపోలేదు. మృతుల కుటుంబాలు గొడవ చేస్తే నష్టపరిహారం చెల్లించిన సంఘటనలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆర్ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసి పరిమితికి మించి వైద్యం అందిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నామాత్రపు హెచ్చరికలు చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆర్ఎంపీల క్లీనిక్‌లను తనిఖీలు చేయకపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని పరిమితికి మించి వైద్యం అందించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మాదక ద్రవ్యాలు సంపూర్ణంగా నిర్మూలించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన జిల్లా స్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించారు. నషా ముక్త్ భారత్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మాదక ద్రవ్యాల నిర్మూలన, మత్తు రహిత సమాజం మన లక్ష్యం గోడపత్రాలు, కరపత్రాలను విడుదల చేశారు. మత్తు రహిత జిల్లాగా చేయడానికి అధికారులు కంకణ బద్దులు కావాలని చెప్పారు. నార్కోడిక్ టీంలు, ఈగల్ టీంలు సమర్థంగా పనిచేయాలని అన్నారు. ఎన్‌ఫోర్స్ మెంట్ టీంలు విస్తృతంగా దాడులు జరపాలని అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, నిల్వ చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా విక్రయాలకు పాల్పడితే ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకుని చాక్లెట్లు, టాబ్లెట్స్, ద్రవ రూపంలో గంజాయి, మాదకద్రవ్యాలు ఉత్పత్తి చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. నిషేధించిన ఉత్పత్తులపై ఎవరికైనా ఏదైనా సమాచారం అందితే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. 18ఏళ్లు దాటిన విద్యార్థులు ఉండే విద్యా సంస్థలన్నింటిలో అవగాహన కల్పించాలని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ తోపాటు కరపత్రాలు ప్రజలకు అందించాలన్నారు. ఎఎన్‌ఎం, మహిళా పోలీసులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలన్నారు. మాదక ద్రవ్యాల ఉత్పత్తి విక్రయాలను అరికట్టడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ విఠలేశ్వర్ తెలిపారు. సమాచారమిచ్చే వారి వివరాలు మరింత గోప్యంగా ఉంచుతామని అన్నారు. అధికారులంతా పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పిడి డిఆర్‌డి ఎ శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, రేపల్లె, చీరాల ఆర్‌డిఒలు రామలక్ష్మి, చంద్రశేఖర్, విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ ఎడి అర్చన పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీ ఎంపిక



చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, వైస్ చైర్మన్ ఎ కిషోర్ కుమార్

ప్రజాశక్తి - వేమూరు

మార్కెట్ యార్డ్ కమిటీకి ప్రభుత్వం నూతన పాలకవర్గంను ఎంపిక చేసింది. కమిటీ చైర్మన్‌గా అమర్తలూరు గ్రామానికి చెందిన గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి, వైస్ చైర్మన్‌గా వేమూరు మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు అమ్మిశెట్టి కిషోర్ కుమార్ ఎంపికయ్యారు. మార్కెట్ యార్డ్ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా శాసన సభ్యులు నక్క ఆనందబాబు వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా వేమూరు నుండి గంటా రమాదేవి, సర్పంచ్ సబ్జా లక్ష్మీ తిరుపతమ్మ, జంపని గ్రామం నుండి వట్టిప్రోలు సునీత ఎంపికయ్యారు. భట్టిప్రోలు నుండి షేక్ జమీల, ఎర్రంశెట్టి సత్యనారాయణ, పిఎసిఎస్ భట్టిప్రోలు నుండి జి ఆదినారాయణ, ఐలవరం గ్రామం నుండి గట్టు రమాలక్ష్మి ఎంపికయ్యారు. చుండూరు మండలం మోదుకూరు నుండి ఆళ్ల కోటిరెడ్డి, మండూరు నుండి యాసం భార్గవి ఎంపికయ్యారు. అమృతలూరు నుండి కందుకూరి వెంకటేశ్వరమ్మ, మూల్పూర్ నుండి మొవ్వ శ్రీనివాసరావు, కొల్లూరు నుండి పోతార్లంక కుటుంబరావు, గాజులంక నుండి సనక నాగమణి, జువ్వలపాలెం నుండి భూపతి వెంకటేశ్వరరావు, రేపల్లె నుండి ఎడిఎ రాగల విజయబాబు, బాపట్ల నుండి వ్యవసాయ వాణిజ్య అండ్ మార్కెటింగ్ అధికారి కారుమూరి రమేష్ బాబు వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి అధికారిక ఉత్తర్వులు వెలువడినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి శూన్యం

ఐదవ వార్డులో సమస్యల తిష్ట

ప్రజాశక్తి - అద్దంకి

పురపాలక సంఘం ఎంతో అభివృద్ధి చెందుతుందని అధికారులు, రాజకీయ నాయకులు చెప్పడమే తప్ప క్షేత్ర స్థాయిలో అంతా శూన్యం కనిపిస్తుంది. వార్డుల్లో అవసరం లేనిచోట డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్నారు. ఐదో వార్డులో అభివృద్ధి చెందుతున్న కాలనీలో మాత్రం ఎప్పటినుంచో సిసి రోడ్డు, డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ వార్డు కౌన్సిలర్ వైసిపిలో గెలిచి టిడిపి కండవా కప్పుకున్నప్పటికీ ఆ వార్డు కౌన్సిలర్‌కు అధికారులు సహకరించడం లేదని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ప్రధాన రోడ్డుకు కూత వేటు దూరంలో కాలనీ ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు మాత్రం చేపట్టడం లేదు. అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు సమానంగా చేయిస్తూ ప్రభుత్వానికి మంచిపేరు తేవాల్సిన అధికారులు పక్షపాత ధోరణితో పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘంలో అధికారులు ఎవరి తీరు వారిదే అన్నట్లు ఉంది. ఏ కాంట్రాక్టర్ పైసలు ఎక్కువ ఇస్తే ఆ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిస్తున్నారనే ఆరపణలు ఉన్నాయి. పట్టణంలో తాగునీటి సమస్య, పారిశుధ్య లోపం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. భివృద్ధి ఫలాలు పేద ప్రజల అందించి ప్రజల మన్ననులు పొందండని బహిరంగ సభల్లో చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో వృద్ధాప్య పింఛన్ పొందుతూ మృతి చెందిన వారికి భార్యలకు వితంతు పింఛను మంజూరు చేసిన పాపాన పోలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం పట్టించుకోవాలని కోరుతున్నారు.

అధ్వానంగా 5వ వార్డులో రహదారులు

పొగాకు దిగుబడిని యాప్‌లో నమోదు చేస్తున్న అధికారులు

నల్లబర్లీ పొగాకు దిగుబడి నమోదు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని వివిధ గ్రామాల్లో నల్లబర్లి పొగాకు దిగుబడి వివరాలను వ్యవసాయ అధికారులు యాప్‌లో నమోదు చేస్తున్నారు. మండలంలోని నూజిల్లపల్లి, చిన్న మల్లవరం గ్రామాల్లో నల్లబర్లి పొగాకు పంట దిగుబడిని రైతు వారిగా ఎఒ డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. 2024- 25 రబీలో నల్లబెర్లీ పొగాకు పంట సాగు చేసి, ఇంకా పంట విక్రయించని రైతుల వివరాలు రైతు సేవా కేంద్రం అధికారులు యాప్‌లో నమోదు చేశారు. నల్లబర్లి పొగాకు సాగు చేసి ఇంకా అమ్మని రైతులు ఆధార్ కార్డు, రైతు పేరు, ఫోన్ నెంబరు, ఎంత విస్తీర్ణంలో సాగు చేసింది, ఎంత దిగుబడి వచ్చింది, ఎంత నిల్వ ఉంది, ఎంత అమ్మినది వివరాలు తెలుసుకొని, పొగాకు మండేల దగ్గర రైతులను వారికి చూపించి, ఫోటోలు తీసి పొందుపరుస్తునట్లు తెలిపారు. రెండు రోజుల్లో నమోదు పూర్తి చేయాలని, అందువలన ప్రతి రైతు వ్యవసాయ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఇంకొల్లు : నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు పర్చూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని ఎఒ వేణుగోపాల్, విఎఎలు తెలిపారు. స్థానిక శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు సూచన మేరకు నల్లబర్లి పొగాకు పండించిన రైతులకు న్యాయం జరిగే విధంగా యాప్ రూపొందించి, ప్రత్యేకంగా ఆ యాప్‌లో రైతు సేవ కేంద్ర వద్ద రైతుల వద్ద ఎంత నిల్వలు ఉన్నది? ఎంత అమ్మినది? ఎన్ని ఎకరాలు విస్తీర్ణం సాగు చేసినది తదితర పూర్తి సమాచారం నమోదు చేయించుకోవాలని అన్నారు. అన్ని గ్రామాల్లోని రైతు సేవా కేంద్రల విఎఎలు ఈ నమోదు ప్రక్రియ చేస్తారని తెలిపారు. ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నమోదు చేయాలని తెలిపారు. గత ఖరీఫ్, రబీ చేసిన ఈ క్రాప్ పంట నమోదుతో సంబంధం లేకుండా పంట పండించిన నల్లబర్లి పొగాకు రైతులందరూ తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. యాప్‌లో నమోదు చేయించుకోవడం ద్వారా మొత్తం పొగాకు జిల్లాలో ఎంత నిల్వ ఉన్నదో ప్రభుత్వానికి తెలుస్తుందని, తద్వారా కంపెనీలపై కొనుగోలుకు ఒత్తిడి చేయడంతో పాటు అవసరమైతే ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు.

భట్టిప్రోలుకు స్థానం కల్పించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో భట్టిప్రోలుకు స్థానం కల్పించాలని ది ఆది ఆంధ్ర నవ బుద్ధిష్ట్ సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పర్యాటక శాఖ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ 2024 - 29 పర్యాటక పాలసీలో ప్రకటించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బౌద్ధ క్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అమరావతి, విశాఖపట్నం కేంద్రాలుగా బుద్ధిస్ట్ సర్క్యూట్స్ అభివృద్ధి, వాటికి ప్రాచుర్యం కల్పించేందుకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారని అన్నారు. భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని విస్మరించడం శోచనీయమని అన్నారు. కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా పర్యాటక అధికారి నాగిరెడ్డి, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చొరవ తీసుకొని భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని అమరావతి బుద్ధిష్ట్ డెవలప్మెంట్ సర్క్యూట్‌లో పొందుపరిచి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సత్వరమే పర్యాటక శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు. భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రాన్ని పర్యాటకంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసేవరకు తమ సొసైటీ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కర్ర బాబురావు, తురిమెళ్ళ శ్యామ్, నెరసు వెంకటరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో

చీరాల వాసి 'సజ్జా' మృతి

ప్రజాశక్తి-చీరాల

మావోయిస్టు పార్టీ మిలిటరీ విభాగంలో అవామ్-ఇ-జంగ్ పత్రిక ఎడిటోరియల్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జా నాగేశ్వరరావు అలియాస్ రాజన్న అలియాస్ ఏసన్న అలియాస్ నవీన్ నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. బాపట్ల జిల్లా, చీరాల మండలం, జాండ్రపేటకు చెందిన చేనేత కుటుంబంలో జన్మించిన సజ్జా వెంకట నాగేశ్వరరావు గత 36 ఏళ్లుగా విప్లవోద్యమంలో అజ్ఞాత జీవితం గడుపుతున్నారు. బాలగంగాధరరావు, సుబ్బరావమ్మ దంపతులకు రెండో కుమారుడు అయిన సజ్జా నాగేశ్వరరావు జాండ్రపేట, ఒంగోలులో హైస్కూల్లో విద్యాభ్యాసం చేశారు. గుంటూరులో పాలిటెక్నిక్ పూర్తి చేసి.. 80వ దశకంలో రాడికల్ విద్యార్థి సంఘం పరిచయంతో విప్లవోద్యమానికి జీవితకాలం కార్యకర్తగా వెళ్లారు. ఈ నేపథ్యంలో నాగేశ్వరరావు అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపారు.

సజ్జా నాగేశ్వరరావు (ఫైల్)

సోదరి వివాహం కోసం పెరోల్‌పై విడుదలైన నాగేశ్వరరావు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. గుంటూరు జిల్లా, ఉద్యమంలో ఏసన్నగా కీలకపాత్ర పోషించిన నాగేశ్వరరావు నల్లమల, ఆంధ్రా ఒరిస్సా బోర్డర్‌లో జరిగిన వివిధ రైతాంగ, దళిత, గిరిజన పోరాటాలకు నాయకత్వం వహించారు. టెక్నికల్ రంగంలో ప్రావీణ్యం పొందిన ఆయన అనతికాలంలోనే అప్పటి పీపుల్స్ వార్ నిర్వహించిన మిలిటరీ పత్రికజంగ్ సంపాదకునిగా వ్యవహరించారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ మిలిటరీ విభాగంలో అవామ్-ఇ-జంగ్ ఎడిటోరియల్ చీఫ్ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నాగేశ్వరరావు మృతదేహాన్ని స్వగ్రామం జాండ్రపేటకు తెచ్చి.. అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు సజ్జా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం చీరాల ఒకటో పోలీస్‌స్టేషన్‌కు బంధుమిత్రులతో కలిసి వచ్చిన శ్రీనివాసరావు తమ్ముడు నాగేశ్వరరావు మృతదేహాన్ని తెచ్చుకునేందుకు పోలీసుల అనుమతి తీసుకున్నట్లు చెప్పారు.

28న పొదిలిలో జగన్ పర్యటన

- పొగాకు రైతుల సమస్యలు తెలుసుకొనేందుకే..

- విలేకరుల సమావేశంలో వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పొగాకుకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్న రైతుల కష్టం తెలుసుకునేందుకు తమ పార్టీ నేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 28న పొదిలిలో పర్యటిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. గురువారం నాడు ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, పార్టీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. పొగాకు కొనుగోళ్లు జరగక రైతులు ఆందోళన చెందుతున్నారని, రైతుల గోడు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదని బూచేపల్లి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించిందని, పొగాకు రైతుల కోసం రూ.100 కోట్లు కేటాయించినట్లు గుర్తు చేసారు. రైతులను ఆదుకోవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. గత ఏడాది క్వింటా రూ.32 వేల నుంచి రూ.36 వేలకు కొనగా, ఈ ఏడాది కేవలం రూ.20 వేల నుంచి రూ.24 వేలకు మాత్రమే కొంటున్నారని తెలిపారు. లోగ్రేడ్ పొగాకు కొనడం లేదన్నారు. ఈ కారణంగా ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.60 వేలు, బ్యారన్‌కు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలు నష్టపోతారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతుల సమస్యలు తెలుసుకునేందుకు పార్టీ అధినేత జగన్ 28న ఉదయం 9.30 గంటలకు పొదిలి పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శిస్తారని, పొగాకు రైతులు హాజరుకావాలని కోరారు. ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకటనాగేశ్వరరావు మాట్లాడుతూ పొగాకు అంశం తమకు సంబంధం లేదన్న రాష్ట్ర మంత్రి వ్యాఖ్యల పట్ల స్పందిస్తూ.. 'ఈ ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా?' అని ధ్వజమెత్తారు. పొగాకు రైతుల గోడు పట్టని కూటమి ప్రభుత్వం దళారులకు కొమ్ముకాస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఏ పంటకూ కూడా గిట్టుబాటు ధర కల్పించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ గావించామని, రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయించడం, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు ఉచిత బీమా వంటి సదుపాయాలు కల్పించి.. ఆదుకున్నామని గుర్తుచేశారు. ఈ నెల 28న జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రేషన్ పంపిణీ వాహనాల రద్దు సహేతుకం కాదని, వాహన నిర్వాహకుల ఆందోళనకు తమ పార్టీ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు.

పార్టీ నాయకులు భేటీ

తొలుత ఈ నెల 28న జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు తదితర అంశాలపై పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకటనాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తో కలసి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, మేరుగ నాగార్జున, నియోజకవర్గ సమన్వయకర్తలు చుండూరు రవిబాబు, దద్దాల నారాయణ, మాజీ శాసనసభ్యులు కసుకుర్తి ఆదెన్న, ఉడుముల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు అన్నా కష్ణచైతన్య, బొట్ల సుబ్బారావు, కటారి శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, లీగల్ సెల్ అధ్యక్షురాలు గాయం సావిత్రి పాల్గొన్నారు.

యోగాంధ్రని విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరం నుండి యోగాంధ్ర అంశంపై జిల్లా అధికారులతో, వీక్షణ సమావేశం ద్వారా ఎంపీడీవోలు, గ్రామస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ వెంకటమురళి మాట్లాడుతూ జూన్ 21న విశాఖపట్నంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 5 లక్షల మందితో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా వస్తున్నారని చెప్పారు. మే 21 నుండి జూన్ 21 వరకు అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ మాసాన్ని యోగా మాసం అని పిలుస్తారని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలో రెండు కోట్ల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ఈ ప్రకారంగా బాపట్ల జిల్లాలో 8 లక్షల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఒక్కో

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

మండలంలో 30 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి సచివాలయం ఉద్యోగి 300 మందిని రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. కార్యక్రమాన్ని ఈనెల 28వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి ఈ రిజిస్ట్రేషన్‌ను ఇంటింటికి వెళ్లి వారికి నచ్చజెప్పి యోగా ప్రయోజనాలను తెలిపి వారిచే రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.

జూన్ 21న రాష్ట్రస్థాయిలో విశాఖపట్నంలో జరిగే కార్యక్రమానికి దీటుగా బాపట్ల జిల్లాలో సూర్యలంక, రామాపురం బీచ్‌లో 2,500 నుంచి 5,000 మందితో కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21వరకు ప్రతి రోజు ఒక జిల్లాలో ఒక థీమ్ తో స్టేట్ ఈవెంట్ యోగా సెషన్ ను నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు నోడల్ అధికారిగా పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, కోఆర్డినేట్ అధికారులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఆయుష్ శాఖ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు తయారు చేయాలని కలెక్టరేట్ పరిపాలన విభాగ సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,విడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, డ్వామ పీడీ విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

రేషన్‌షాపుల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి

- పేదల బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రేషన్ షాపుల ద్వారా బియ్యం, సరుకుల పంపిణీలో అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ జె.వెంకటమురళి రేషన్ డీలర్ల కు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని రేషన్ డీలర్ల సంఘ అధ్యక్ష, కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. పిడిఎస్ సరుకుల పంపిణీ ని మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ల (ఎం.డి.యు) నుండి తొలగించి ఎఫ్‌పి షాపుల ద్వారా పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు. 2022 లో ఎండియులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎండియు పద్ధతిలో సరుకుల పంపిణీలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం కొత్త పద్ధతిని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. జూన్ 1వ తేదీ నుండి కొత్త పద్ధతి అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఒకటో తేదీన షాపులను ప్రజా ప్రతినిధులతో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఎఫ్‌పి షాపులు తెరచి ఉంచాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు సరుకులను పంపిణీ చేయాలన్నారు. ఒకటో తేదీ నుండి 5వ తేదీ లోపు 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను అందజేయాలన్నారు. ఒక వ్యక్తికి ఒక షాపు మాత్రమే ఉండాలని, ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ఉన్న వారిని తొలగించి ఆ షాపులను వీఆర్వో, వీఆర్‌ఏ ఎస్‌హెచ్‌జి గ్రూపులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఇన్‌ఛార్జి లవన్న, పౌర సరఫరాల మేనేజర్ శ్రీనివాసరావు, రేపల్లె, చీరాల ఆర్‌డిఒలు పాల్గొన్నారు.